**"ఈ బేహద్ పరివారము ఎంతటి మంచి అద్భుతమైన పరివారము, ఈ మిలనము సాధారణ మిలనము కాదు. ఇప్పుడు అందరం కలుసుకుంటున్నాము, ఇలా కలుసుకుంటూ కలుసుకుంటూ కలిసిపోతాము. సదా సంతోషంగా ఉండండి మరియు సంతోషాన్ని పంచండి "**

ఓం శాంతి. సోదరసోదరీలు అందరూ ఈ బేహద్ హాలులో ఎంత ఆనందంగా కూర్చున్నారో, వింటున్నారో చూడండి. మేము బేహద్ హాలులో, బేహద్ స్థితిలో స్థితి అయి ఉన్నాము అని అందరి మనసులలో ఉంది. హాలులో ఉన్నప్పటికీ, అందరూ హాలులో కూర్చుని ఉన్నప్పటికీ, బేహద్ హాలులో, బేహద్ స్థితిలో, హద్దులో ఉన్నప్పటికీ బేహద్దు అనుభవంలో ఎంతో చిరునవ్వుతో ఉన్నారు. అందరి మస్తకాలలో బాబా ఉన్నారు, బాబా మస్తకంలో పిల్లలందరూ ఉన్నారు. ప్రతి ఒక్కరూ ఎంతో మధురమైన చిరునవ్వుతో ఉన్నారు. బాబా మనసులో నా మధురమైన పిల్లలు అని ఉంది. పిల్లల మనసులో మా మధురమైన బాబా అని ఉంది. తండ్రి మరియు పిల్లల మిలనము ఎంత మధురమైనది! ప్రతి ఒక్కరూ పరస్పరం చూసుకుని వాహ్ నా బేహద్ పరివారము అంటున్నారు. అందరూ హద్దు నుండి బేహద్దులోకి వచ్చారు. ఎక్కడ చూసినా మన బేహద్ పరివారమే కనిపిస్తుంది, ఎంత మధురంగా అనిపిస్తుంది. బేహద్ పరివారము, బేహద్ పరివారంలో ఒకరినొకరు చూసుకుని హర్షితులవుతున్నారు. ఈ బేహద్దులో ఇలా కూర్చోవడం కూడా డ్రామాలో ఉంది. బేహద్ హాలులో ఒకరినొకరు చూసుకుని ఎంతో హర్షితులవుతున్నారు. వాహ్ పిల్లలు వాహ్! అని బాబా అంటున్నారు. వాహ్ బాబా వాహ్ అని బాబా అంటున్నారు. ఈ దృశ్యం కూడా నిశ్చితమై ఉంది. పరివారాన్ని చూసి ప్రతి ఒక్కరూ హర్షితులవుతున్నారు. వాహ్ బేహద్ పరివారము వాహ్! బేహద్ పరివారం కదా. అవును అనుకుంటే చేయి ఇలా ఊపండి. బేహద్ పరివారం, బేహద్ మైదానంలో కలిసారు. బేహద్దులో ఎంతో మజా వస్తుంది కదా. బేహద్ పరివారాన్ని చూసి అందరూ బేహద్దులోకి వచ్చారు. అందరూ బేహద్ పరివారంలో ఎలా కూర్చున్నారో చూడండి, ఒక చిన్న కుటుంబం కలిసినట్లుగా అందరూ కలిసారు. ఎక్కడ చూసినా బ్రహ్మాకుమార్, బ్రహ్మాకుమారీలు ఉన్నారు. ఇంత పెద్ద పరివారాన్ని చూసి ఎంతో సంతోషంగా ఉంది. వాహ్! ఎంత మంచి పరివారము. కొద్ది సమయంలోనే ఈ పరివారము, ఈ ప్రియమైన పరివారము ఎలా కలిసింది! మనం కలిసే ఉన్నాము అన్నట్లుగా అనిపిస్తుంది. ఇలాగే కలుస్తూ ఉంటాము. ఈ మిలనము కూడా అద్భుతమైనది. ఒకరినొకరు చూసుకుని ఎంతగానో సంతోషిస్తున్నారు. వీరు ఫలానా, ఫలానా వారు కూడా వాహ్. ఎక్కడ చూస్తే అక్కడ ఎంతో మధురత ఉంది. అందరి ముఖాలపై ఎవరు కనిపిస్తున్నారు? నా బాబా, నా బాబాను చూసి అందరూ ఎంతగానో చిరునవ్వుతో ఉన్నారు. చాలా రోజుల తర్వాత చూస్తే ఎలా ఉంటుందో అలా ఉంది. ఇప్పుడైతే కలిసి కూర్చున్నారు, చాలా మధురంగా అనిపిస్తుంది. అందరూ పరస్పరం ఎంతో సమయం తర్వాత కలుసుకుంటున్నారు, ఇంత పెద్ద పరివారం కలుసుకోవడము, ఇదే సంతోషము. పరివారాన్ని చూసి సంతోషంగా అనిపిస్తుంది కదా. ఇంత పెద్ద పరివారం. ఇప్పుడైతే బాబా, మీరు ఈ హాల్ చూపించారు. ఇక మీదట ఏదైనా జరిగితే ఈ హాలుకు వస్తాము అంటారు. మజా ఉంది. ఈ మిలనము సాధారణ మిలనము కాదు. ఎన్నో సంవత్సరాల తర్వాత మీరు, మేము పరస్పరం సాకార రూపంలో చూసుకుంటున్నాము. ఇలా చూస్తూ ఉంటే చాలా హర్షితంగా ఉంది. ప్రతి ఒక్కరి హృదయాల నుండి వాహ్, వాహ్ అనే పాట వెలువడుతుంది. ఇప్పుడైతే మీరు, మేము వేరువేరుగా ఉంటున్నాము, కానీ వేరుగా ఉన్నప్పటికీ ఎక్కడెక్కడి వారంతా ఇక్కడికి వచ్చి మిలనము చేసుకుంటున్నారు అనిపిస్తుంది. ఇది కూడా చిన్నని మిలనము కానీ ఇక మీదట ఇలా కలుస్తూ ఉంటాము అని ఆశిస్తున్నాము. లేకపోతే దూరం ఎంతో ఉంది. మిలనము ఏమిటో చూసారు కదా. కలవడం చూసారు కనుక విడిపోవడం తక్కువ గుర్తుకు ఉంటుంది. అందరికీ ఈ మిలనము అతి ప్రియమైనది కదా! ప్రియంగా అనిపిస్తుందా? ఇలాగే కూర్చుని ఉండండి, ఇలాగే తింటూ ఉండండి కానీ శరీరం ఉంది కదా. సూక్ష్మ శరీరమైతే కాదు, స్థూలమైనది.

బాప్‌దాదాకు కూడా పిల్లలను చూసి చాలా సంతోషంగా అనిపిస్తుంది. ప్రతి ఒక్కరి హృదయాలలో ఏమేమి

అనిపిస్తుంది! నా బాబా మాకు లభించారు అని మాత్రమే అనిపిస్తుంది. ఇప్పుడు బాబాను చూస్తే ఎంత ప్రియంగా అనిపిస్తారు. ప్రేమతో ఒడిని నింపేసారు. మరి ఇప్పుడు అందరూ ఏమి చేస్తారు? అందరూ పరస్పరం కలుసుకోండి, మిలనము చేసుకోండి. కానీ తర్వాత విడిపోవాల్సి ఉంటుంది కదా. ఇన్ని రోజులు విడిపోయి ఉండటం, దీని గురించి అందరికీ ఏమని అనిపిస్తుంది? ఎక్కడున్నారు, ఏమిటి? కానీ మిలనము మరియు విడిపోవడము కూడా అద్భుతమైన పాత్రయే. ఇప్పుడు కలుసుకుంటున్నాము కనుక ఎంత ప్రియంగా ఉందో చూడండి, కొంత సమయం తర్వాత విడిపోతాము. ఇలా విడిపోవడము మంచిగా అనిపించడం లేదు. మళ్ళీ ఎప్పుడూ ఇలా కలుస్తాము! ఎలా కలిసి మిలనము జరిగింది, ఎలా విడిపోయాము, ఇప్పుడు మళ్ళీ మిలనపు రోజు వచ్చేసింది. మిలనం చేసుకునే రోజును చూసి సంతోషంగా ఉన్నారా? సంతోషమేనా?

ఈ మిలనము అయితే అప్పుడప్పుడూ జరుగుతుంది. ఇప్పుడు సదా మిలనమును గుర్తు చేసుకుంటూ ఉంటే మిలనమే మిలనము జరుగుతుంది. ఈ మిలనము ప్రియంగా అనిపిస్తుందా? చేతులెత్తండి, ఎంత మంచిగా అనిపిస్తుందో చూడండి. ఫోటో తీసేవారైతే ఈ దృశ్యాన్ని తమ కెమరాలలో పెట్టుకుంటారు. ఈ ఫలానా రోజు కలుసుకుంటాము అని పరస్పరంలో గుర్తుచేసుకున్నారు, ఆ రోజు కూడా వచ్చేసింది. (బాబా, 25 వేల మంది వచ్చారు) అందరికీ ఎంత సంతోషం ఉంది? ఇంతమంది కలుస్తారని అనుకోలేదు కానీ ఈ రోజు కలుస్తున్నారు. ఈ మిలనపు రోజు.

**సేవ టర్న్ ఇండోర్ వారిది:-** ఇండోర్ వారి డ్యూటీ. మంచిది, డ్యూటీని సంభాళిస్తున్నందుకు ఇండోర్ వారు సంతోషిస్తున్నారు. ఎంత అద్భుతం, డ్రామాలో ఇది కూడా ఫిక్స్ అయి ఉంది. ఇది మిలనపు రోజు కూడా. ఇప్పుడు కూడా కావాలనుకుంటే మిలనము చేసుకోవచ్చు. మరి ఇప్పుడు హృదయంలో ఏమి ఉంది? సంతోష ఖజానా.

**డబుల్ విదేశీ సోదరసోదరీలు 50 దేశాల నుండి 500 మంది వచ్చారు:-** చేతులు ఊపండి. బాగుంది. ఇంతమందైనా కలిసారు, బాగుంది. చాలా సమయం తర్వాత కలిసారు, కలుస్తూ కలుస్తూ ఇప్పుడు కలిసిపోతారు. కలిసినందుకు సంతోషం ఉంది కదా. ఎంత సంతోషం ఉంది? చేతులెత్తండి. ఎంత సంతోషం ఉంది, ఎంత సంతోషం ఉంది? చూడండి, ఇందులో (టి.విలో) చాలా బాగా అనిపిస్తుంది.

**కలకత్తా నుండి 600 మంది సోదరసోదరీలు స్మృతి దివసము సందర్భంగా పూల అలంకరణ చేసారు:-** 600 మంది వచ్చారు. ఇక్కడైతే సహజము, వచ్చేసారు, కూర్చునేందుకు స్థలం కూడా లభించింది. ఒకరినొకరు కలుసుకుని అందరూ చాలా సంతోషించారా, ఎంత సంతోషం కలిగింది! కలవడం అయితే జరిగింది కదా. అందరూ కలుసుకుని హృదయంలో సంతోషించారు. ఇప్పుడిక ఇలా కలుస్తూ ఉంటాము. ఇప్పటికన్నా ఎక్కువ మంది ఉండవచ్చు.

**దాదీ జానకిగారు కలుస్తున్నారు:-** దాదీగారు బాబాకు బంగారు పుష్పాన్ని ఇచ్చారు) అరె, ఇది చూడండి, మీ కోసం ఈ పుష్పము. (బాబా, ఇది మీ కోసం) మా కోసం అంటే ఇది అందరి కోసం. మీకోసం కూడా పంపారు కదా. పిల్లలను చూసి ఎంతో సంతోషం కలుగుతుంది. చాలా బాగుంది. అందరినీ చూస్తున్నారు, (దాదీ కూడా చేయి కలిపారు) ఒక్క చెయ్యి కాదు, అందరి చేతులు బాబా చేతిలో ఉన్నాయి. చూడండి, కొద్ది సమయం కలిసినా కానీ కలిసాము కదా. చూడండి. ఇక కలుస్తూ ఉంటాము. నా బాబా వచ్చేసారు అని చెప్పండి. ఇప్పుడిక కలవకుండా ఉండలేరు. కలుస్తూ కలుస్తూ కలిసిపోతాము. అందరూ సంతోషంగా ఉన్నారు. అందరూ సంతోషంగా ఉండండి, ఇదే బాబా కోరుకునేది. ఇంకే కష్టమూ లేదు. సరేనా.

**నారాయణ్ దాదా, మనోజ్‌లతో (బాబా లౌకిక పరివారము):-** చాలా మంచిది. కలిసే ఉన్నాము అని అనిపిస్తుంది. ఇప్పుడిక కలుస్తూనే ఉంటాము. సమయానుసారంగా రండి, వస్తూ ఉండండి, అంతే. ఇప్పుడు ఇంతైతే ఉన్నారు కదా. ఇప్పుడు ఏదో ఒక విధానముతో ఒక స్థానము లభిస్తుంది, అక్కడ అందరం కలిసి ఉంటాము. ఇప్పుడు అది

వెతకండి. సరేనా. ఇంతమంది పాండవులు, ఇంతమంది శక్తులు, కుమారులు తలుచుకుంటే ఏమి చెయ్యలేరు! అంతా జరిగే ఉంది కేవలం కాస్త మీ చేతిని వేయాలి, అంతే.

సదా సంతోషంగా ఉండండి మరియు సంతోషాన్ని పంచండి. మీ వద్ద ఇంకేమీ లేకపోయినా కానీ సంతోషమైతే ఉంది కదా. సంతోషాన్ని పరస్పరంలో పంచుకుంటే వాయుమండలం కూడా మారిపోతుంది. ఎవరు వచ్చినా కానీ ఇది సంతోష మహలు అని అనిపించాలి. అందరూ సంతోషంగా ఉన్నారా! సంతోషం ఉందా లేదా అని ఎవరినైనా అడగండి. సంతోషం ఉంటే చేతులెత్తండి. చూడండి, అందరూ సంతోషంగా ఉన్నారు. సంతోషంగా ఉండండి, చాలు. సరేనా.

బాబా లభించారు, కనుక సంతోషంగా ఉండండి. ఇప్పుడిక ఏడవడము మొదలైనవి ఆపేయండి. ఇప్పుడు చిరునవ్వుతో ఉండండి. ఎవరు కలిసినా చిరునవ్వుతో ఉండండి. ఇప్పుడు అందరూ చిరునవ్వుతో ఉన్నారు. ఇప్పుడిక అందరూ పనికి వెళ్ళండి మరియు మేము చాలా పని చేసాము అని రిపోర్టును తీసుకురండి. చిరునవ్వుతో ఉండండి, నవ్వుతూ ఉండండి, పని చేస్తూ ఉండండి కానీ బాబాను మర్చిపోవద్దు. బాబాను మర్చిపోతే దుఃఖాన్ని పొందుతారు. అందుకే నా బాబా, నా బాబా, నా బాబా... అంతే. కేవలం బాబా మరియు నేను. ఇప్పుడు ఏమి చేస్తారు? పని చెయ్యాలి, పని చెయ్యండి కానీ సంతోషంగా చెయ్యండి. ఏమి చెయ్యాలో అర్థమయిందా? సంతోషాన్ని విడిచిపెట్టకండి. సంతోషాన్ని మీతోటే పెట్టుకోండి.

**రమేష్ అన్నయ్య ట్రామా హాస్పిటల్ నుండి స్మృతిని పంపారు:-** రమేష్ అన్నయ్య మొదటినుండి మంచి సేవాధారి, ఇప్పుడు కూడా తమ స్మృతిని పంపారు, మీ అందరికీ వారి స్మృతి అంది ఉండవచ్చు. బాబా పిల్లలు ఎవ్వరూ విసుగు చెందకూడదు అని వారు కోరుకుంటారు. ఏమి చెయ్యాలి, ఎలా చెయ్యాలి అని కాదు. ఉన్న రోజులను సంతోషంగా గడపండి. సంతోషంగా గడిపితే సంతోషం ఇంకా దగ్గరకు వస్తుంది. ఇలా సంతోషం పెరుగుతూ పెరుగుతూ సదా సంతోషపు వాయుమండలం తయారవుతుంది.

**18.01.17 ఓం శాంతి "దినచర్య" మధువనం**

ప్రాణప్రదమైన అవ్యక్త బాప్‌దాదాకు అతి స్నేహి, సదా అవ్యక్త స్థితి ద్వారా అవ్యక్త మిలనము యొక్క అనుభవి, సర్వ తపస్వీమూర్తులైన నిమిత్త టీచర్ అక్కయ్యలు మరియు బ్రాహ్మణ కులభూషణులైన సోదరసోదరీలు, ఈశ్వరీయ స్నేహ సంపన్నమైన మధుర ప్రియస్మృతులను స్వీకరించండి.

తర్వాత సమాచారము – ఈరోజు మనందరి అతి ప్రియమైన పితాశ్రీ బ్రహ్మాబాబా గారి 48వ స్మృతి దివసము. మధువనంలోని నాలుగు ధామాల అలంకరణను సుందరమైన వెరైటీ పుష్పాలతో, మాలలతో కలకత్తా సోదరసోదరీలు రాత్రింబవళ్ళు మేలుకుని చేసారు. శాంతివనంలో ప్రియమైన బాప్‌దాదాతో సమ్ముఖంలో అవ్యక్త మిలనాన్ని జరుపుకోవడానికి షుమారు 25 వేల మంది సోదరసోదరీలు చేరుకున్నారు. అందులో చాలామంది రాత్రియే పాండవ భవనానికి తపస్సు చేసుకోవడానికి చేరుకున్నారు. అమృతవేళ నుండే అందరూ నాలుగు ధామాల యాత్రను చేస్తూ బాబాతో మధురమైన ఆత్మిక సంభాషణ చేస్తూ వచ్చారు. సాకార మరియు అవ్యక్త మురళిని విన్న తర్వాత శశి అక్కయ్య బాప్‌దాదాకు భోగ్ పెట్టారు. బాప్‌దాదా ఈ స్మృతి సో సమర్థ దివసము నాడు పిల్లలందరికీ సఫలతమూర్త భవ అన్న వరదానాన్ని ఇచ్చారు మరియు సదా స్మృతి అనే బాబా ఛత్రఛాయలో ఉన్నారని చెప్పారు. ఆ తర్వాత దాదీలందరూ, పెద్దన్నయ్యలు, మధువన నివాసులు మరియు ఇతరులు అందరూ నాలుగు ధామాల పరిక్రమ చేసారు. శాంతివనంలో కూడా బాబా గది, తపస్యాధామము, ప్రకాశ స్తంభము వద్ద చాలామంది సోదరసోదరీలు ఉన్నారు. నలువైపుల అవ్యక్త వాతావరణంలో, తెల్లని వస్త్రధారణలో ఉన్న ఫరిశ్తాలు నడుస్తూ తిరుగుతూ కనిపించారు. మధ్యాహ్నం భోగ్ తర్వాత అందరూ దాదీలు మరియు పెద్దక్కయ్యలు, పెద్దన్నయ్యలతో కలిసి భోజనాన్ని స్వీకరించారు. సాయంత్రం సమయంలో అందరూ బాప్‌దాదాను ఆహ్వానించడానికి డైమండ్

హాలుకు చేరుకున్నారు. అక్కడ యోగ తపస్య జరిగింది. తర్వాత కొద్ది సమయం కోసం ప్రియమైన అవ్యక్త బాప్‌దాదా తమ వరదాని దృష్టి, దృష్టితో ప్రసన్నం చేసేందుకు పిల్లల సభలోకి విచ్చేసారు. అందరికీ ఎంతో ప్రేమతో దృష్టినిచ్చి బేహద్ పరివారాన్ని చూసి హర్షితులై వరదానాలను ఇచ్చారు. సదా సంతోషంగా ఉండండి, అందరికీ సంతోషాన్ని పంచండి అన్నారు. ఈ విధంగా మధురమైన మహావాక్యాలను ఉచ్చరిస్తూ తమ వరదాని హస్తాలతో అందరికీ స్నేహపు ఛత్రఛాయను అనుభవం చేయిస్తూ వతనానికి తిరిగి వెళ్ళిపోయారు.

## స్మృతి దివసము నాడు దాదీ జానకి గారి సందేశము

ఈ రోజు నా ప్రియమైన బాబాగారి స్మృతి దివసము. సాకార బాబా పిల్లలైన మాకు ప్రేమ, చదువు మరియు పాలనను ఇచ్చారు. ఎంతగా ప్రేమను పంచారో, ఎటువంటి పాలనను ఇచ్చారో, అలాగే చదువును కూడా సింపుల్ విధానముతో ఎలా చదివించారంటే బాబా చెప్పిన ఒక్కొక్క మహావాక్యము మనసుకు హత్తుకుని ఉంది. బాబా చెప్పిన ఆ మహావాక్యాలను జీవితంలోకి తీసుకువచ్చినప్పుడు బాబా సమానంగా అయ్యి బాబాతో కలిసి పరంధామము, నిర్వాణధామము, శాంతిధామానికి వెళ్తాము.

బాబా అవ్యక్తమైనప్పటికీ సూక్ష్మవతనం నుండి మంచి పాలనను ఇస్తున్నారు. అందరికీ ఆ పాలన లభిస్తుంది తద్వారా నలువైపుల ఉన్న అనేక పిల్లలు సమర్థులుగా అయ్యి, విజయులుగా అవుతున్నారు. ఇంతమంది బాబా పిల్లలు ఏ విధంగా బాబా స్మృతులలో ఇమిడి ఉన్నారో నేను సాక్షి అయి చూస్తున్నాను. నేను ఎవరిని, నాకు ఎవరు అన్న విషయము ప్రతి ఒక్కరి మనసులలో ఉంది. బాబా పిల్లలందరికీ ఎంతటి ప్రేమను ఇస్తారంటే అందరి నయనాలల్లో బాబా కోసం ప్రేమ నిండి ఉంది. ఆ ప్రేమ పాలనయే ప్రతి ఒక్కరినీ నష్టోమోహా స్మృతిస్వరూపులుగా చేస్తూ ఉంది. మనం దేహభానము, అటాచ్‌మెంట్ నుండి ఫ్రీ అయ్యాము.

అటువంటి మధురమైన బాబా స్మృతి గురించి నేను ఏమని వివరించను! మనసు ఎక్కడ, బుద్ధి ఎక్కడ. మన బుద్ధిలో చదువు ఉంది, మనసులో బాబా ఉన్నారు. బాబా చెప్పిన నిరాకారి, నిర్వికారి మరియు నిరహంకారి స్థితిని మనం తయారు చేసుకోవాలి. బాబా మన తల్లి, తండ్రి, శిక్షకుడు మరియు రక్షకుడు. రక్షణ కూడా ఇస్తారు, సద్గురువు ఇచ్చిన శ్రీమతము శిరోధార్యము. బాబా చెప్పే ఒక్కొక్క మహావాక్యము పిల్లలైన మనకు శ్రీమతము. అవ్యక్త రూపంలో కూడా మేము అవ్యక్త పాలనను మంచిగా చేసుకుంటాము. పూర్తి విశ్వంలోకి మధువనం నుండి ఎలా వైబ్రేషన్లు వెళ్తాయి! బాబా తోడు యొక్క అనుభూతిని దూరంగా కూర్చుని కూడా అనుభవం చేసుకుంటారు. ఇప్పుడు మేము పరిగెత్తలేకపోవచ్చు, కానీ వైబ్రేషన్లు, వాయుమండలం మరియు బాబా మహావాక్యాలను నలువైపులకు చేర్చుతున్నాము.

ఈ స్మృతి దివసము గురించి ఏమని మాట్లాడను, బాబాయే నయనాలలో ఉన్నారు, బాబాయే బుద్ధిలో ఉన్నారు. 8లో వచ్చినా, 108లో వచ్చినా, 16108లో వచ్చినా కానీ ఇంతే. కానీ మనమైతే 8లో రావాలి కదా. ఎంత స్మృతి ఉంటుందో అంతగా పురుషార్థంలో బాబా బలం లభిస్తుంది. మీరు ఒక్క బాబాను గుర్తు చెయ్యండి అని బాబా అంటారు. మధువనానికి వచ్చేవారు తమ మంచి వృత్తితో మంచి స్మృతి మరియు స్థితిని ఎంతగా తయారు చేసుకోవాలంటే, బాబా మన నుండి కోరుకుంటున్నదాని అనుసారంగానే మనం నడుచుకోవాలి, ఇతరమైనదేమీ చెయ్యకూడదు. సత్యమైన హృదయంపై సాహెబ్ రాజీ, పిల్లల ధైర్యము తండ్రి సహాయము – ఇది పూర్తి జీవితంలో ఉండాలి. భావన మంచిగా ఉండాలి అప్పుడు అనుకున్నది లభిస్తుంది. ఏ సంకల్పం చేస్తామో దానిని బాబా సాకారం చేస్తారు. థాంక్యూ, ఓం శాంతి.

24.02.17 ఓం శాంతి "అవ్యక్త బాప్‌దాదా" మధువనం

## "మాల మీ విశేషమైన స్మృతిచిహ్నము, ఈ మాలను ధరించి సదా మాలధారులుగా అయి ఉండండి, మెరుస్తున్న ఈ మాలయే ఈనాటి విశేషమైన బహుమతి "

(శివ జయంతి సందర్భంగా పూర్తి హాలును చాలా సుందరమైన మాలలతో, జెండాలతో అలంకరించడం జరిగింది, బాప్‌దాదా పిల్లల విశేష సభను చూసి పిల్లలందరి మెడలో బాహువుల మెరిసే మాలను వేస్తున్నారు)

ఈరోజు శివ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. అందరి హృదయాలలో ఎంత సంతోషం ఉంది? అందరి హృదయాలలోకి బాబా వచ్చేసారు. అందరి హృదయాలలో ఇప్పుడు ఎవరు ఉన్నారు? బాబా. కేవలం బాబానే చూడండి. ఎక్కడ చూస్తే అక్కడ బాబాయే బాబా, బాబాయే బాబా, బాబాయే బాబా. మరి ఈరోజు అందరూ చాలా హర్షితులవుతున్నారు. ఎందుకని? బాబా స్వయంగా పిల్లలకు మాలను వెయ్యడానికి వచ్చారు. అందరూ మాలధారులుగా ఎంతో శోభాయమానంగా ఉన్నారు. అందరూ ఒకరి మాలను ఒకరు చూసుకుని సంతోషిస్తున్నారు. సదా బాప్‌దాదా తరపు నుండి మాల తప్పకుండా ఉంటుంది. మాలతో కూడిన మన స్మృతిచిహ్నము ఎంతగానో గాయనం చెయ్యబడ్డది కనుక ఈరోజు కూడా ఆ స్మృతిచిహ్నము గుర్తుకు వచ్చింది. మాలలోని పూసలను ధరించి ఉన్న అందరూ ఎంతో ప్రకాశిస్తున్నారు. వాహ్! అద్భుతము! అక్కడక్కడ మాలలను వేసారు, హాలు పూర్తిగా మాలలతో అలంకరింపబడి ఉంది. మరి మాలల స్మృతిచిహ్నము ఎవరిది? తండ్రి మరియు పిల్లలది. ఎవరు ఎంత చెప్పినా కానీ, బాబా స్మృతి చాలా చాలా మంచిది. బాబా స్మృతి అయితే ఉండనే ఉన్నది, బాబా లేకుండా మీరు ఏమి చేస్తారు? ఉన్నదే స్మృతిచిహ్నము. మొదటి నంబరు స్మృతిచిహ్నము సోదరసోదరీలది. వారు నిజంగా ఎంతో శ్రమ చేసి తమను కూడా అలంకరించుకున్నారు మరియు హాలును కూడా అలంకరించారు. నలువైపుల సంతోషపు మేళా జరుగుతున్నట్లుగా అనిపిస్తుంది. ఎంత మంచి ఫంక్షన్ అనిపిస్తుంది, ఇప్పుడిప్పుడే బాబా మిమ్మల్ని మాలలతో అలంకరించి కూర్చోబెట్టినట్లుగా ఉంది. ఎందుకంటే బాబాతోపాటు పిల్లలు కూడా ఉన్నారు. బాబాతో పాటు సోదరులు, సోదరీలు అందరూ కొంతైనా అలంకరించుకోవాలి. మీ మాలలు దూరంనుండే అలంకరింపబడి ఉన్నాయి. బాబా కూడా చూస్తూ-చూస్తూ, నలువైపుల ఉన్న మాలలను చూసి ఎంతో సంతోషిస్తున్నారు. వాహ్! ఈరోజు పిల్లలు మాలలోని పూసలను ధరించి ఎంతగానో అలంకరింపబడి ఉన్నారు. ఈనాటి సభలోని అలంకారాన్ని చూసి బాబా సంతోషిస్తున్నారు వాహ్ నా పిల్లలు వాహ్! ఒకరికొకరు తమ అలంకారాన్ని చూసుకుని సంతోషిస్తున్నారు. మరి బాబాకు ఎంత సంతోషంగా ఉండి ఉండవచ్చు! పిల్లలు ఒక్కొక్కరిని చూస్తూ బాబా కూడా ఎలా చిరునవ్వు చిందిస్తారంటే అది మీరు చూస్తూనే ఉన్నారు. ఇది రియల్ పుష్పాల హారమే కానీ బాబా పిల్లలందరి మెడలో ఎటువంటి ఒరిజినల్(నిజమైన) మాలను వేసారు? మెరుస్తున్న మాలల హారం చూడండి అందరి మెడలో ఉంది. పూలతో అలంకరణ చేసినా చెయ్యకపోయినా కానీ అందరి నోటి నుండి వాహ్-వాహ్ అని వెలువడుతుంది. అదే మాల. ఈ మాల ఎంత అలంకరింపబడి ఉంది. మాల అలంకరణ. ఈ దేశంలో ఇప్పుడు అందరికన్నా ఎక్కువ అలంకారం ఎవరికి ఉంది? బాబాకు. అందరి మెడలో హారము ఉంది చూడండి. బాబాయే స్వయంగా మాలల హారాన్ని వేసారు. సాధారణ హారమైతే వేస్తూనే ఉంటారు, అది సాధారణమే, కానీ ఈ మాల యొక్క అర్థం మంచిది, గొప్పది. ఈ మాల స్మృతిచిహ్న మాల. అందరినీ చూడండి, అందరి ముఖాలు ఎంతగానో ప్రకాశిస్తున్నాయి. ఒకరినొకరు చూసుకోండి. ఎన్ని కంఠములు కంఠహారాలతో అలంకరింపడి ఉన్నాయో చూడండి. అందరి కంఠములను చూసి అందరూ ఎంతో సంతోషిస్తున్నారు, వాహ్!వాహ్! అందరూ మాలధారులుగా ఉన్నారు, అందరి ముఖాలు ఎలా ఉన్నాయి? ఎర్ర ఎర్రగా ఉన్నాయి. మరి ఇటువంటి మాలలతో అలంకరింపబడి ప్రకాశిస్తున్న మాలధారి పిల్లలు, ఇక్కడకు వచ్చి చూడండి. పూర్తిగా ప్రకాశిస్తున్న మాలలు కనిపిస్తాయి. అందరి మాలలు మెరుస్తున్నాయి. అందరి మెడలో బాబా తరపు నుండి లభించిన మాలలు ఉన్నాయి. అందరి మెడలో ఉన్నాయి. ఈ కంఠహారములు ఎంతగానో అలంకరింపబడి ఉన్నాయి. ప్రతి ఒక్కరి మెడలో బాబా ఉన్నారు. అందరి కంఠములు ఎంతగానో ప్రకాశిస్తున్నాయి ఎందుకంటే మాల మీకు స్మృతిచిహ్నముగా గాయనము చెయ్యబడ్డది. ఈరోజు నేరుగా తండ్రియే మీకు మాలను వేసారు. చూడండి, ఈ మాల ఎంతో మెరుస్తుంది. మాలకు ఉన్న ప్రకాశము

అద్భుతము. ఒకరి మాలను మరొకరు చూసుకుని ఎంతగానో సంతోషిస్తున్నారు. ఈరోజు హాలు మాలలతో చాలా అలంకరింపబడి ఉంది. అందరూ మీ మీ మాలలను చూసుకుంటున్నారు కదా! హాలులో ఉన్న మాలలన్నీ చూడండి ఎంతగానో అవి ప్రకాశిస్తున్నాయి. అతీతంగా ఉండి చూడండి. మీరు లేచాక మాలలను తప్పకుండా చూడండి. ఇలా అలంకరింపబడి ఉన్నాయి, అంతే. మాలలతో అలంకరింపబడి ఉన్న అందరూ ఎంతో సుందరంగా ఉన్నారు. ఈ హారము మెడలో ఉంటే మాయ కూడా హార్(ఓడిపోతుంది) అవుతుంది. మాలలను చూస్తేనే మాయ పారిపోతుంది, మీరు విజయులుగా అవుతారు. మరి మీ మాల యొక్క అద్భుతాన్ని చూస్తున్నారు కదా! వెనక ఉన్నవారు, కుడివైపు ఉన్నవారు, అందరూ, మాలలు ఉన్నా లేకపోయినా కానీ ఎంతో అలంకరింపబడి ఉన్నారు. ఎందుకంటే ఈరోజు బాబా అందరికీ మాల యొక్క పరిచయాన్ని ఇచ్చి కూర్చోబెట్టారు. పిల్లలు ప్రతి ఒక్కరూ మాలతో ఎంతగా అలంకరింపబడి ఉన్నారంటే ఎప్పటికీ ఈ మాల మీ కంఠహారంగా ఉంటుంది. మీ మాలలను చూసుకుంటున్నారా! ప్రతి ఒక్కరి మెడలో మాల ఎంత ప్రకాశిస్తుందో చూడండి. అది చూసి మీరు చాలా సంతోషిస్తారు. అక్కడక్కడ రష్ అయితే ఉంటుంది.

మరి ఈ రోజు మాలల మెరుపు చాలా ఉంది. ప్రతి ఒక్కరూ తమ మెరిసే మాలను చూస్తున్నారు. ప్రతి ఒక్కరి మాలల ప్రకాశాన్ని ఇక్కడికి వచ్చి చూడండి, ఒక్కొక్కరి మాల యొక్క విశేషత. ఇంతగా అలంకరించేది ఎవరు? నా బాబా. అందరూ ఏమని అంటారు? నా బాబా. ఒక్కొక్కరూ ముందు వెనుక ఉన్న అందరినీ చూడండి, మాలలు ఎంతో వచ్చాయి కూడా మరియు కంఠహారములుగా అయ్యాయి కూడా. అందరి మెడలో మాలలు ఎంతో సుందరంగా ఉన్నాయి. ప్రతి ఒక్కరూ ఇతరుల మాలను చూస్తున్నారు, అందరూ మాలధారులుగా ఉన్నారు. బాబాకు ఇటువంటి ఫంక్షన్‌లలో సన్నటి మాల కూడా నచ్చుతుంది. ఇప్పుడు చూడండి, మీరు వచ్చారు, కొందరు మాలను వేసుకుని ఉన్నారు, అది కనిపిస్తుంది. మాలను చూసి, ఆ మాలలో నా పేరు ఉంది కదా అని అందరూ చూసుకుంటున్నారు. ఇక్కడ కూర్చున్న వారందరి పేర్లు మాలలో ఉన్నాయా? చేతులెత్తండి. అందరికీ నిశ్చయం ఉంది. అరె, మన కోసమే బాబా మాల తయారు చేయించారు. అందరి ముఖాలు ఎంతగా అలంకరింపబడి ఉన్నాయో చూడండి. స్థూలంగా ఎంత అలంకరించుకున్నా కానీ, అందరి మాలలు మెరుస్తున్నాయి. మెరుస్తున్న మాలల చిత్రము అందరికీ బాగా నచ్చుతుంది. తమ వద్ద పెట్టుకునే యోగ్యంగా ఉంటుంది. బాబా నుండి ఈ బహుమతిని తీసుకుని వెళ్ళండి. ఈరోజు ఇచ్చే బహుమతి, మాల. ప్రతి ఒక్కరూ స్వయాన్ని మాలలోని పూసగా భావిస్తున్నారా? మేము కంఠహారముగా ఉన్నాము అని భావించేవారు చేతులెత్తండి. వాహ్!వాహ్! చూడండి, మాలతో ఎంతో చక్కగా అలంకరింపబడి కనిపిస్తున్నారు. ప్రత్యేకంగా ఈ రోజు కోసం బాబా మాలలను తయారు చేయిస్తారు. మీకు లభించినప్పుడు వాటి ప్రకాశాన్ని చూడండి. హాలు మొత్తం మాలలతో అలంకరించారు, మాలామాల్‌గా ఉంది. నా మెడలో మాల ఉంది కదా అని పిల్లలందరూ తమ తమ మెడలో చూసుకుంటున్నారు. ఎంతగా చూస్తారో అంతగా మాలలు పెరుగుతాయి. మాలలు ఉన్న సభను చూసి బాప్‌దాదా హర్షితులవుతున్నారు వాహ్, వాహ్ మాలధారులారా, వాహ్! ఈ స్మృతిచిహ్నమైతే మీదే కదా, మాలలు. పూల మాల వేసుకున్నా లేక మరింకేదైనా మాలను వేసుకున్నా కానీ మాల స్మృతిచిహ్నము. వాహ్, ఫలానా వారు కూడా మాలను వేసుకున్నారు అని ఒకరినొకరు చూసుకుని ఎంతగానో సంతోషిస్తున్నారు. మాలధారులైన పిల్లలను చూసి చిరునవ్వును చిందిస్తున్నారు. సెకండులో అందరూ వేసుకున్నారు, చూడండి ఎంతో బాగా అనిపిస్తుంది. మాలను చూస్తే మాలను వేసినవారు గుర్తుకు వస్తారు.

ఈరోజు ప్రత్యేకంగా మాలాధారులైన పిల్లలు. మాల స్మృతిచిహ్నముగా ఉంది కదా. అలాగే ఈ మాల కూడా స్మృతిచిహ్నము. అందరూ ఎంత మంచిగా అనిపిస్తున్నారు. అందరి మెడలో మాలలు ప్రకాశిస్తున్నాయి. అందరి మెడలు ఎంత మంచిగా ఉన్నాయో చూడండి. బాబా మూర్తికి కూడా మాల ఉంది. మాల చాలా మంచి స్మృతిచిహ్నము. అందరూ ఎక్కడ కూర్చున్నారు? హాలులో. బాబా మెడలో అందరూ కూర్చుని ఉన్నారు. మాలను చూసారు కదా! మాల ఎంతగానో మెరుస్తుంది కానీ మీరు పదే పదే అలజడి లోకి వస్తే మాల అందం ఏముంటుంది? ఇప్పుడు అందరూ మాలధారులైన పిల్లలుగా అయ్యి మీ చిత్రమును చూడండి. అందరి కంఠములు ఎంతగానో అలంకరింపబడి ఉన్నాయి. ఈ మాలలన్నీ ఎవరికి వచ్చాయి? బాబాకు. బాబా అయితే సంగమంలో మాలను వేసుకోరు. బాబా పిల్లలతో కలిసి మాలను వేసుకుంటారు. ఎవరికైనా మాల లేకపోయినా, ఏదైనా పూస పోయినా కానీ వారు తమ పూసల మాలను తీసుకువెళ్ళండి.

ఈరోజు అందరి మెడలో మెరుస్తున్నా మాలలను చూసి ఎంతో సంతోషిస్తున్నాము! వాహ్! ఒకరికొకరు తమ తమ మాలలను చూసుకుంటున్నారు. అందరి హృదయాల నుండి వాహ్ వాహ్ అని వెలువడుతుంది. అచ్ఛా. ఇప్పుడిక ఆలస్యమవుతుంది, పిల్లలను మాలధారులుగా చేసి మాలలో చూపించాము.

**సేవ టర్న్ ఈస్టర్న్, తమిళనాడు వారిది. బెంగాల్, బీహార్, ఒరిస్సా, అస్సాం నుండి 15 వేలమంది వచ్చారు. మొత్తం 26 వేల మంది వచ్చారు:-** అందరూ ఒకరినొకరు చూసుకుంటూ అలంకరించుకున్నారు. వాహ్, ఇది చూసి-చూసి బాబా కూడా నవ్వుతున్నారు, వాహ్ పిల్లలు వాహ్! ఇప్పుడు కూడా అందరూ కూర్చుని తమ చిత్రాన్ని తీయించుకుని వెళ్ళండి, పారిపోకండి.

**నేపాల్(2500 మంచి వచ్చారు):-** నా మాల ఎంత ప్రకాశిస్తుంది అని మాలను వేసుకున్న ప్రతి ఒక్కరూ చూస్తున్నారు. ప్రకాశము కూడా చూడండి ఎంతో ఉంది. ఒక్కొక్క మాలలోని పూస ప్రకాశము చూడండి చాలా ఉంది.

**తమిళనాడు(3000 మంది వచ్చారు):-** అందరి ప్రకాశము బాగుంది. బాగా తయారు కూడా చేయించారు. అందరూ మాలలను చేతిలో పట్టుకుని చూడండి. మెరుస్తున్న మాలలు ఎంత మంచిగా అనిపిస్తున్నాయి. ఇక్కడ ఉన్నవారంతా కూర్చుని తమ మాల యొక్క షో చూపించండి. ఇప్పుడు కూర్చోండి, ఎక్కువగా అలంకరించుకోవద్దు, ఎంత చేసారో అంతే చూపించండి.

**డబల్ విదేశీయులు 75 దేశాల నుండి 1000 మంచి వచ్చారు:-** ఈ గ్రూపులో అన్ని గ్రూపులకన్నా ఎక్కువమంది డబల్ విదేశీయులు వచ్చారు. ఎంత మంచి ప్రకాశము! హారలు యొక్క ప్రకాశము చూడండి, అద్భుతము, ఎంతో సుందరంగా ఉంది. హారమున్న ప్రతి ఒక్కరూ తమ గుర్తును తమ వద్దనే పెట్టుకోవాలనుకుంటే బాప్‌దాదా అన్ని మాలలకు స్మృతిచిహ్నామై ఉన్నారు. ఇలా చేస్తే ఈ అరచేయి ఎంతగానో అలంకరింపబడి ఉంది. ఇప్పుడే స్వర్గానికి వచ్చామా అన్నంత మెరుస్తుంది. చూడండి, మీరు మీ హారాన్ని ఇలా చేసి చూడండి, ఇతరులను చూడకండి, మిమ్మల్ని మాత్రమే చూడండి, ఎంత ప్రకాశము ఉందో! ఇక్కడు కూర్చున్న మీరు, హారము వెయ్యగానే మీరే మారిపోతారు. ఒకటి, స్వయంగా ఆయనే యజమానిగా అయి హారమును ప్రకాశింపజేస్తున్నారు, రెండవ హారము (పుష్పాలది) కూడా లభించింది, అది కూడా చాలా ప్రకాశిస్తుంది. మూడవది, ఈ హారము (బాహువులది) కూడా ఉంది. దీని మహిమ అన్నింటికన్నా ఎక్కువ. ఇప్పుడు కేవలం చూడండి, తర్వాత మరో సమయంలో బాబా ఎత్తుకుని చూపిస్తారు.

ఇప్పుడు ఇచ్చిన మాలలు ప్రకాశిస్తున్నాయి. అన్నిటినీ దాచిపెట్టి, మాలల హారాన్ని అలంకరించుకుని చూడండి, సభ ఎలా ఉంది!

**బాప్‌దాదా తమ హస్తాలతో జెండాను ఎగురవేసారు మరియు**
**81వ త్రిమూర్తి శివ జయంతి కోసం అందరికీ శుభాకాంక్షలను తెలిపారు**

ఓం శాంతి. ఇప్పుడు ఇక్కడకు అందరూ ఎందుకోసం వచ్చారు? ఇక్కడ మీకున్న ముఖ్యమైన పని ఏమిటి? పరివర్తన చేసుకోవడము. మరి పరివర్తన చేసుకున్నారా? ఇప్పుడు అందరూ ఎవరెడీగా ఉండండి. చెయ్యాలి, జరిగిపోయింది. చెయ్యకపోతే తిరిగి రండి. అందరూ ప్రేమగా చూస్తున్నారు. ప్రశాంతంగా చూసారు కదా. పూర్తి సంవత్సరం కోసం శివ జయంతి శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. ఈరోజు ప్రత్యేకంగా జరుపుకునే రోజు. అందరూ తమలో దీపాన్ని వెలిగించారు, జెండా ఎగురవేసారు, దీపం కూడా వెలిగించారు. అందరి ముఖాలలో ప్రకాశము వచ్చింది. సంతోషం ఉంది కదా, అందరి ముఖాలలో సంతోషపు దృశ్యాలు కనిపిస్తున్నాయి. వెనుక ఉన్నవారు ఏమనుకుంటున్నారు? అందరి హృదయాలలో హృదయాభిరాముడు ఉన్నారా? కేవలం దిలారామ్ మరియు దిల్‌వాలాలు. ఎన్ని వస్తువులు కావాలనుకుంటే అన్ని వస్తాయి కానీ కేవలం ఇప్పటి వరకు సంగమ నివాసులు నేర్చుకుంటున్నారు. తెలుసుకోవడం కాదు, నేర్చుకుంటున్నారు. ఒక్కసారి బాబా ఓం శాంతి అని పలికితే ఎంతగా హర్షితమవ్వాలంటే మన సూర్యచంద్రులు అలంకరించుకున్న సమానంగా అవ్వాలి. ఎంత బాగా అలంకరించుకుని వచ్చారో చూసారు కదా. ఈనాటి కోసం అందరికీ శుభాకాంక్షలు, శుభాకాంక్షలు.

## "మీ సాధారణ స్వరూపాన్ని మార్చి కొద్ది సమయమైనా సంగమయుగ ఫరిశ్తా స్వరూపాన్ని అనుభవం చేసి చూడండి, ఇది చక్కని చిరునవ్వు కలిగిన మీ ప్రకాశమయ రూపము"

ఓం శాంతి. ఈరోజు బాప్‌దాదా విశేషంగా యోగయుక్త పిల్లలను, అందరి మధ్యన యోగయుక్తులుగా అయ్యి ఇతరులను కూడా యోగయుక్తులుగా తయారు చేసే వారిని చూసి హర్షితులవుతున్నారు. మనసులోనే చాలా-చాలా ప్రేమ నిండిన హృదయపూర్వక ప్రియస్మృతులను ఇస్తున్నారు. ఇంతమంది పిల్లలు కలిసి యోగంలో కూర్చోవాలి మరియు యోగంలో కూడా ఇటువంటి యోగ స్థితి ప్రాక్టికల్‌లో ఉండాలన్నదే బాప్‌దాదా కోరుకుంటున్నారు, మరి ఇది చూసి బాప్‌దాదా చాలా సంతోషిస్తున్నారు. ఎలా అయితే బాబా చూసి-చూసి సంతోషిస్తున్నారో అలాగే పిల్లలు కూడా బాబాను చిరునవ్వుతో చూసి మనసులో ఎంతో సంతోషిస్తూ రెస్పాండ్ అవుతున్నారు. ఇప్పటి ఈ సభ యొక్క శోభ చాలా బాగా చిరునవ్వుతో ఉన్నవారిని చూసి, బాబా కూడా ఈ రోజు పిల్లల ముఖంలో ప్రేమను చూసి చిరునవ్వు చిందిస్తున్నారు. మరి పిల్లలు ఏమి చేస్తున్నారు? పిల్లలు కూడా చిరునవ్వుతో ఉన్నారు కదా! బాబా కూడా వాహ్ పిల్లలూ వాహ్! అంటున్నారు. పిల్లల చిరునవ్వు మరియు బాబా చిరునవ్వు చాలా సుందరంగా కనిపిస్తుంది. బాప్‌దాదా దేనినైతే చూడాలనుకున్నారో దానిని నలువైపుల చూసి బాబా కూడా చిరునవ్వు చిందిస్తున్నారు. పూర్తి సభలో ఉన్న పిల్లలు చిరునవ్వుతో ఉండటాన్ని చూసి బాబా ఇప్పటివరకు మనసులో చిరునవ్వు కలిగి ఉన్నారు. వాహ్ పిల్లలూ వాహ్! గుప్తమైన శక్తి అద్భుతమైనది మరియు దాని ప్రభావాన్ని కూడా కనబరుస్తుంది. బాబా పిల్లలు ప్రతి ఒక్కరూ ఎలా చిరునవ్వుతో ఉన్నారంటే ప్రతి ఒక్కరి ముఖంపై చాలా మంచి సంతోషపు ప్రకాశము ఉంది. ప్రతి ఒక్కరి చిరునవ్వుతో ఉన్న ముఖమును చూసి బాబా కూడా ఎంతో మధురంగా చిరునవ్వును చిందిస్తున్నారు.

ఈనాటి సభ మెజారిటీ చిరునవ్వు కలిగిన నిశ్చింత చక్రవర్తులది, చిరునవ్వు కలిగిన ముఖాలు దూరం నుండే చాలా సుందరంగా కనిపిస్తున్నాయి. మీరు కూడా ఒకరినొకరు ఇదే రూపంలో చూసుకుంటున్నారు కదా! ఒకరినొకరు బాగా గుర్తుపట్టి చిరునవ్వు నవ్వినట్లుగా అనిపిస్తుంది. ఈనాటి సభలో విశేషంగా చిరునవ్వు ఎక్కువగా కనిపిస్తుంది. ఎందుకని? అందరి మనసులలో ఒకటే పాట, మీతా బాబా, ప్యారా బాబా (మధురమైన బాబా, ప్రియమైన బాబా)... అందరి ముఖము నుండి ఓ మీతా బాబా, ప్యారా బాబా... అని వస్తున్నట్లుగానే అనిపిస్తుంది. చాలా రోజుల తర్వాత ప్రతి ఒక్కరి నుండి మీతా బాబా, ప్యారా బాబా ... అని అనే పిల్లల సభ చూస్తున్నట్లుగా బాబాకు అనిపిస్తుంది. చివరలో ఉన్న ముఖం కూడా ఇదే విధిలో ఉంది.

ఈరోజు రాత్రి ఎప్పటివరకు మేలుకుని ఉంటారో, అప్పటివరకు అందరూ ఒకరినొకరు చూసుకుంటూ మధురమైన చిరునవ్వుతో ఉండండి. బాబా మరియు సభలోని చిరునవ్వుతో కూడిన ముఖాన్ని చూడండి. ఈ వైపున ఉన్న మీ చిరునవ్వుతో కూడిన ముఖం యొక్క ప్రభావము పూర్తి సభలో పడుతుంది. అవస్థ ఎలా ఉన్నాకానీ ఇప్పుడు అందరి ముఖాలు చిరునవ్వుతో కనిపిస్తున్నాయి. అందరి ముఖాలు ఎంత చిరునవ్వుతో ఉన్నాయంటే ఒక్క సెకండులో పూర్తి సభయే మారిపోయింది. ఎవరు ఎలా ఉన్నాకానీ బాబా వారిని మార్చి అందరిదీ అదే ముఖాలను చూపిస్తున్నారు. అందరి ముఖాలు ప్రకాశిస్తూ కనిపిస్తున్నాయి. వతనంలో అందరి ముఖాలు ఎలా ఉంటాయో అలా ఇక్కడ , ఈరోజు మీరు కూడా అటువంటి ప్రకాశిస్తున్న దీపాలుగా కనిపిస్తున్నారు. బాబా చాలా నెమ్మది నెమ్మదిగా మాట్లాడుతున్నారు, ఏమి మాట్లాడుతున్నారు? పిల్లలు ప్రతి ఒక్కరూ ఇటువంటి ప్రకాశిస్తున్న ముఖము మరియు మూర్తితో ఇప్పుడు ఎలా అయితే చిత్రంలో కనిపిస్తున్నారో అలాగే ప్రకాశిస్తున్న సితారలుగా చాలా బాగా మెరుస్తున్నారు ఎందుకంటే ప్రతి ఒక్కరి ఈ మెరుస్తున్న సితార యొక్క ప్రకాశము చాలా సుందరంగా ఉంది, ఎందుకు? పిల్లలు ప్రతి ఒక్కరూ తమ చమత్కారి ముఖంతో కనిపిస్తున్నారు. ఈ చిత్రం మీదే కానీ ఇటువంటి మెరుస్తున్న సితార, ఇప్పటివరకు కనిపించిన విధంగా, ఇటువంటి తెల్లని మెరుస్తున్న, సాధారణ రూపం కాదు,

మెరుస్తున్న ముఖము, ఇటువంటి సభ చాలా బాగా అనిపిస్తుంది. అందరూ మెరుస్తున్నారు. ప్రకాశము లేకుండా ఎవ్వరూ లేరు. ఎందుకంటే ఇప్పుడు అందరూ బాబాను ప్రకాశిస్తూ చూస్తున్నారు, అలాగే బాబా సమానంగా పూర్తి సభ ప్రకాశిస్తుంది. బాప్‌దాదా వినిపించినట్లుగా, పై నుండి ఫరిశ్తాలు ఈ భూమి మీదకు వచ్చాయా అన్నట్లుగా ఉంది. మీ ఈ రూపం చాలా ప్రియమైనది ఎందుకంటే ఇప్పుడిక మరింకేదీ లేదు, అందరూ సంపూర్ణ మూర్తులుగా అయ్యారు మరియు పిల్లల ఈ రూపము కొందరికి కనిపిస్తుంది. అందరూ చాలా సంతోషిస్తున్నారు. అందరూ తమను ఫరిశ్తా రూపంలో చూసుకుని చాలా సంతోషిస్తున్నారు. ఇప్పుడైతే ఎక్కువ సమయం కూర్చోలేరు ఎందుకంటే అందరికీ సంగమయుగ తమ స్వరూపం బాగా మెరుస్తూ కనిపిస్తుంది. మరి ఈ ఫరిశ్తా రూపంలోనే ఇంతకముందు ఇమర్జ్ అయినట్లుగా ఇప్పుడిప్పుడే ఫరిశ్తా రూపంలో కనిపిస్తున్నారు. ఇక్కడకు వచ్చి చూడండి, పూర్తి సభ ఇంతలో ఎలా మారిపోయిందో! ఇంతమంది కిరీటధారులు ఎక్కడికి వెళ్లారు! ఇప్పుడు గుప్తంగా, మర్జ్ రూపంలో ఉన్నారు, తర్వాత ఇమర్జ్ రూపంలో చూస్తారు. పూర్తి సభ అంతా ఎంత మెరుస్తూ కనిపిస్తుందో చూడండి. కొందరు వంకరగా ఉన్నా, టింకరగా ఉన్నా కానీ అందరూ మెరుస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమను తాము చూసుకుని సంతోషిస్తున్నారు. ఏది ఇష్టము? మెరుస్తున్న తమ ఫరిశ్తా రూపము ఇష్టమే కదా! సెకండులో మెరుస్తున్న వారిగా అయిపోయారు. పూర్తి సభ మెరుస్తూ ఉంది. మీ మెరుస్తున్న రూపాన్ని బాగా చూసుకోండి. మీ మెరుస్తున్న స్వరూపాన్ని చూసి చాలా సంతోషంగా ఉంది. మీ ఈ మెరుస్తున్న రూపాన్ని బాబా కొద్ది సమయం కోసం ఇమర్జ్ చేసి చూపించారు. ఇలా మీరు ఫరిశ్తాలుగా ఉన్నారని చెప్తున్నారు. ఆ ఫరిశ్తా రూపంలో బాబా మీకు మీ అందరినీ చూపించారు. సెకండులో మారిపోయారు. పూర్తి సభ మెరుస్తున్న వస్త్రాలతో ఎంతో సుందరంగా కనిపిస్తుంది. మీ ముఖాన్ని మీరే చూసుకోండి, ఎంత ప్రియంగా ఉన్నారో! ఎందుకంటే సంపూర్ణంగా ఉన్నారు కదా. ఎంత సుందరంగా ఉన్నారో చూడండి. ఇప్పుడు సాధారణ రూపాన్ని మార్చి ఫరిశ్తా రూపాన్ని చూస్తున్నారు కదా! ముందు వెనక ఏమి కనిపిస్తుంది? ఫరిశ్తా. పూర్తి సభ ఎంత ప్రకాశమయంగా ఉంది! ఎవ్వరిదీ సాధారణ రూపం లేదు. అందరిదీ ఫరిశ్తా రూపం కనిపిస్తుంది. లోపల ఎవరు ఎంత తేడా కలిగి ఉన్నా కానీ, అది స్వయానికి తెలుసు, అందులోకి మనమెందుకు వెళ్ళడము! మనకైతే మన ఫరిశ్తా రూపము ప్రత్యేకముగా కనిపించాలి, కేవలం పూర్తిగా ఫరిశ్తా. ఫరిశ్తా రూపంలోకి మారినప్పుడు పూర్తి సభ ఎలా మారిపోయిందో చూడండి. స్వయంగానే మీ ఫరిశ్తా రూపం ఇమర్జ్ అయింది. మీదైనటువంటి మెరుస్తున్న స్వరూపము కొంత సమయము మీతోనే ఉంటుంది. మరి మీ ఫరిశ్తా స్వరూపము పక్కా అయిందా! నేను ఫరిశ్తా స్వరూపధారిని, కొంత సమయం దీనిని అనుభవం చేసి చూడండి, ఎంతో మధురంగా ఉంటుంది.

ఇప్పుడు బాబా ఫరిశ్తా భవ అన్న వరదానాన్ని ఇస్తున్నారు. ఇప్పుడు ఒక్క సెకండులో ఫరిశ్తా, ఒక్క సెకండులో సాధారణము, ఈ అభ్యాసము చేస్తూ-చేస్తూ ఫరిశ్తాగా అయిపోతారు. ఇప్పుడు ఫరిశ్తా స్వరూపంలో ఉండండి, ఎక్కువ సమయం ఫరిశ్తా స్వరూపంలో, ఈ ప్రపంచంలో ఈ సంగమయుగ ఫరిశ్తా రూపం కొద్ది సమయం ఉంటుంది. ఈ ఫరిశ్తా రూపం కొంత సమయం మీతో ఉంటుంది. ఈ ఫరిశ్తా రూపం ఎంత మంచిదో మీరు కూడా అనుభవం చేసుకుంటారు. ఎంత సమయం ఫరిశ్తా రూపంలో ఉండాలనుకుంటే అంత సమయం ఉండగలగాలి కానీ ఆ(సూక్ష్మవతనపు) ఫరిశ్తా రూపము ఇప్పుడు మన చేతులలో లేదు. ఇది ఫరిశ్తా జీవితంలో ఉంది. అచ్ఛా.

**సేవ టర్న్ గుజరాత్ మరియు భోపాల్ వారిది. మొత్తం 24 వేల మంది వచ్చారు, అందులో ఒక వెయ్యి మంది విదేశీయులు 75 దేశాల నుండి వచ్చారు:-** (13 వేల మంది గుజరాత్ నుండి, 4 వేల మంది భోపాల్ నుండి వచ్చారు): చాలా మంచిది.

(మున్ని అక్కయ్య బాబాతో ఇలా అన్నారు, బాబా ఈ రోజు మీరు చాలా బాగా అందరితో కలిసారు, చాలా మంచి మురళిని వినిపించారు)

కొందరు తమకు చివరలో లభించింది అని అనుకుంటారు, ఆలస్యమయిందేమో అనుకుంటారు అందుకని త్వరత్వరగా కలిపిస్తుంటారు. కానీ అలా కాదు, సమయం గురించి ఇక్కడ చూడము. కానీ ఎవరైనా ఆలస్యంగా వస్తే వారి కోసం వేచి ఉండటం జరగదు అని బాబా కూడా చూపిస్తారు, దాదీలు తప్ప. దాదీలు అయితే పునాది. అచ్ఛా.

(ఇండియా వన్ సోలార్ ప్లాంట్ యొక్క ఉద్ఘాటన బాప్‌దాదా ద్వారా చేయించారు)

ఏది చేసినా కానీ యజ్ఞంలో చేసారు మరియు ఇదే విధంగా నడిపిస్తూ ఉంటారు. అంతా బాగుంది.

## ఈరోజు బాప్‌దాదా విశేషంగా సంగమయుగ ఫరిశ్తా స్వరూపాన్ని అనుభవం చేసుకోమని చెప్పారు, ఆ అనుభూతి కోసం విశేషంగా శ్రద్ధ వహించవలసిన పాయింట్లు

1. సంపన్నత యొక్క సమయం సమీపిస్తున్న కారణంగా దేహ భాన రహితమైన ఫరిశ్తా రూపాన్ని అనుభవం చేసుకోండి. ఎలా అయితే సాకరంలో కర్మ చేస్తూ, మాట్లాడుతూ, డైరెక్షన్లు ఇస్తూ, ఉల్లాస ఉత్సాహాలను పెంచుతూ కూడా దేహం నుండి అతీతంగా, సూక్ష్మ ప్రకాశ రూపాన్ని అనుభూతి చేయించారో అలాగే మాట్లాడుతున్నప్పటికీ మీ దృష్టిలో అలౌకికత కనిపించాలి. ఈ విధంగా ఎంతగా దేహ భానం నుండి అతీతంగా ఉండాలంటే ఇతరులకు కూడా దేహ భానం కలగకూడదు.
2. ప్రతి విషయంలో, వృత్తి, దృష్టి, కర్మ... అన్నింటిలో అతీతతనము అనుభవం కావాలి. వీరు మాట్లాడుతున్నారు కానీ అతీతంగా, ఆత్మిక ప్రేమతో మాట్లాడుతున్నారు అన్నంతగా ఫరిశ్తా స్థితి యొక్క అనుభూతి స్వయం కూడా చెయ్యండి మరియు ఇతరులకు కూడా చేయించండి. ఫరిశ్తా రూపంలో మీ అందరికీ తోడుగా ఉన్న బ్రహ్మాబాబా సమానంగా మీ అందరూ ఫరిశ్తాలుగా అయ్యి పరంధామానికి వెళ్ళాలి, ఇందుకోసం మనసు యొక్క ఏకాగ్రతపై అటెన్షన్ ఉంచండి. ఆర్డర్ అనుసారంగా మనసును నడిపించండి.
3. సదా తమ ఆకారీ రూపము, లైట్ యొక్క ప్రకాశ స్వరూపము మీ ముందు కనిపించాలి. నేను ఇలా అవ్వాలి అని అనుకోవాలి, అలాగే మీ భవిష్య రూపం కూడా కనిపించాలి. ఇప్పుడు ఇది వదలాలి, అది తీసుకోవాలి. ఇటువంటి అనుభూతి కలిగినప్పుడు సంపూర్ణతకు సమీపంగా ఉన్నట్లుగా భావించండి. ఈ పురుషార్థీ శరీరము పూర్తిగా మర్జ్ అయిపోవాలి.
4. ఫరిశ్తాగా అవ్వడము అంటే సాకార శరీరధారిగా ఉంటూనే లైట్ రూపంలో ఉండటము అనగా సదా బుద్ధి ద్వారా ఉన్నత స్థితిలో ఉండాలి. ఫరిశ్తా పాదాలు భూమిపై ఉండవు, బుద్ధి రూపి పాదము సదా ఉన్నత స్థితిలో ఉండాలి. ఫరిశ్తాలకు ప్రకాశమయ శరీరాన్ని చూపిస్తారు. ఎంతగా స్వయాన్ని ప్రకాశ స్వరూపంగా భావిస్తారో, నడుస్తూ తిరుగుతూ అనుభవం చేసుకున్నప్పుడు అంతగా ప్రకాశమయ శరీరము కలిగిన ఫరిశ్తాలుగా నడుస్తారు.
5. ఫరిశ్తా అనగా తమ దేహ భానంతో కూడా సంబంధం లేదు, దేహభానంతో సంబంధం తెగడము అంటే ఫరిశ్తా. దేహంతో కాదు, దేహ భానంతో. దేహంతో సంబంధం పూర్తయినప్పుడు వెళ్ళిపోతాము కానీ దేహ భానము యొక్క సంబంధము సమాప్తం కావాలి. ఎలా అయితే బాప్‌దాదా పాత శరీరాన్ని ఆధారంగా తీసుకుంటారు కానీ శరీరంలో ఇరుక్కోరో అలాగే మీరు కూడా కర్మ కోసం ఆధారం తీసుకోండి తర్వాత తమ ఫరిశ్తా స్వరూపంలో, నిరాకారి స్వరూపంలో స్థితులవ్వండి.
6. బాబాకు అయ్యాక, నాది అంతటినీ నీదిగా చేసిన తర్వాత ఇక తేలికైన ఫరిశ్తాలుగా అయినట్లే. ఇందుకోసం కేవలం ఒక్క మాటను గుర్తుంచుకోండి – ఇదంతా బాబాది, నాది ఏమీ లేదు. నాది వచ్చిన చోట నీది అనండి అప్పుడు ఎటువంటి భారము అనిపించదు.
7. ఫరిశ్తా అనగా డబల్ లైట్. ఫరిశ్తా సదా మెరుస్తున్న కారణంగా సర్వులను తమ వైపుకు స్వతహాగా

ఆకర్షిస్తాయి. ఫరిశ్తాలు సదా ఎత్తులో ఉంటాయి. ఫరిశ్తాలకు రెక్కలు చూపిస్తారు ఎందుకంటే ఎగిరే పక్షులు. బాబా లభించారు, ఉన్నత స్థానం లభించింది, ఉన్నత స్థితి లభించింది కనుక సదా ఎగురుతూ ఉండండి మరియు అనంతమైన సేవను చేస్తూ ఉండండి.

8. ఎవరికైతే దేహము మరియు దైహిక ప్రపంచంతో ఎటువంటి సంబంధం ఉండదో వారే ఫరిశ్తా అవుతారు. శరీరంలోనే ఉంటారు కానీ సేవ కోసం, సంబంధాల ఆధారంతో కాదు. సంబంధం అనుకుని ప్రవృత్తిలోకి రాకండి, సేవగా భావించి ఉండండి. కర్మ బంధనానికి వశమైన ఉండకండి. ఎక్కడ సేవా భావము ఉంటుందో అక్కడ సదా శుభ భావన ఉంటుంది, మరే భావము ఉండదు, ఇదే అతి అతీతము మరియు అతి ప్రియము, కమల సమానము.

9. ఫరిశ్తా స్వరూపము అనగా లైట్ ఆధారము, అందులో ఎటువంటి వ్యాధి లేదు, పాత స్వభావ సంస్కారాల అంశ లేదు, ఎటువంటి దైహిక బంధము లేదు, మానసిక చంచలత లేదు, బుద్ధి భ్రమించడము లేదు - ఇటువంటి ఫరిశ్తా స్వరూపము, ప్రకాశమయ శరీరమును అనుభవం చేసినప్పుడు దైహిక స్వార్థపూరిత్థ సంబంధాలు, సుఖశాంతులను కోల్పోయేట్లు చేసే వినాశి సంబంధాలు, మోహపు దారాలలో బంధించేటువంటి అనేక సంబంధాలు స్వతహాగానే తొలగుతాయి. ఒక్క సుఖదాయి సంబంధంలోనే ఎప్పటికీ ఉంటారు.

10. మనం బ్రాహ్మణ్ సో ఫరిశ్తాలము, ఈ కంబైన్డ్ రూపము యొక్క అనుభూతి విశ్వం ఎదుట సాక్షాత్కారమూర్తులుగా చేస్తుంది. బ్రాహ్మణ్ సో ఫరిశ్తా అన్న స్మృతి ద్వారా నడుస్తూ-తిరుగుతూ స్వయాన్ని వ్యక్త శరీరము, వ్యక్త దేశంలో పాత్రను పోషిస్తూ కూడా బ్రహ్మాబాబాకు తోడుగా అవ్యక్త వతనంలో ఫరిశ్తాగా, అవ్యక్త రూపధారిగా అనుభవం చేసుకుంటారు. ఈ అవ్యక్త భావము వ్యక్తతనము నిండిన మాటలు-వ్యవహారము, వ్యక్త భావపు స్వభావాన్ని, వ్యక్త భావపు సంస్కారాన్ని సహజంగానే పరివర్తన చేస్తాయి.

11. ఫరిశ్తా అనగా దివ్య స్వరూపము. దివ్యత యొక్క శక్తి సాధారణతను సమాప్తం చేస్తుంది. ఎంతెంతగా దివ్యత శక్తి ప్రతి కర్మలోకి వస్తుందో అంతగా అందరి మనసులనుండి, నోటి నుండి స్వతహాగా 'వీరు దివ్య దర్శనీయమూర్తులు' అన్న మాటలు వస్తాయి. దర్శనం కోసం అభిలషిస్తున్న అనేక భక్తుల ఎదుట మీరు స్వయం దివ్య దర్శన మూర్తిగా ప్రత్యక్షమవుతారు అప్పుడే సర్వ ఆత్మలు దర్శనం చేసుకుని ప్రసన్నమవుతారు.

12. ఫరిశ్తా అనగా వారి ప్రపంచమే ఒక్క బాబా. నిమిత్తమాత్రంగా దేహంలో ఉంటారు మరియు దైహిక సంబంధాలతో కార్యం చేస్తారు కానీ ఆకర్షణ ఉండదు. ఇప్పుడిప్పుడే దేహంలోకి కర్మ చెయ్యడానికి రావాలి మరియు ఇప్పుడిప్పుడే దేహం నుండి అతీతమవ్వాలి. ఫరిశ్తా సెకండులో ఇక్కడ, సెకండులో అక్కడ ఉంటుంది ఎందుకంటే ఎగురుతారు కదా. కర్మ చెయ్యడానికి దేహము యొక్క ఆధారము తీసుకోవాలి తర్వాత మళ్ళీ పైకి వెళ్ళాలి - ఇప్పుడు ఈ అభ్యాసాన్నే పెంచుకోండి.

13. ఫరిశ్తా జీవితం యొక్క విశేషత - ఇచ్ఛా మాత్రమ్ అవిద్య. దైవీ జీవితంలో అయితే కోరికల విషయమే ఉండదు. ఎప్పుడు బ్రాహ్మణ్ సో ఫరిశ్తా జీవితం అవుతుందో అనగా కర్మాతీత స్థితిని ప్రాప్తి చేసుకుంటారో అప్పుడు ఎటువంటి శుద్ధ కర్మ, వ్యర్థ కర్మ, వికర్మ లేక గత కర్మల ఎటువంటి బంధనంలో బంధింపబడలేరు.

14. ఫరిశ్తా స్థితిని అనుభవం చేసుకోవడానికి విశాల బుద్ధి కలిగిన అనంతమైన స్మృతి స్వరూపులుగా అవ్వండి. ఎక్కడ అనంతము ఉంటుందో అక్కడ ఎటువంటి హద్దు తన వైపుకు ఆకర్షించలేదు. కర్మాతీతము అంటే అర్థము - సర్వ ప్రకారాల హద్దు యొక్క స్వభావ-సంస్కారాలకు అతీతము.

15. ఫరిశ్తా జీవితము బంధనముక్త జీవితము. సేవా బంధనము ఉన్నప్పటికీ ఎంతగా ఫాస్ట్ గతిలో ఉండాలంటే ఎంత చేస్తున్నా అంత ఫ్రీగా ఉండాలి. ఎంత ప్రియంగా ఉంటారో అంత అతీతంగా ఉండాలి. సదా స్వతంత్రత స్థితిని అనుభవం చేసుకుంటారు. శరీరం మరియు కర్మకు అధీనులు కాదు, ఒకవేళ దేహధారుల సంబంధంలోకి వచ్చినప్పటికీ పైనుండి రావాలి, సందేశం ఇవ్వాలి మరియు ఎగిరిపోవాలి.